745) బౌళి / సింధుభైరవి

ప॥ రంగ రంగ రంగపతి రంగనాథ నీ। సింగారాలె తఱవాయ శ్రీరంగ నాథా॥

చ॥ పట్ట పగలే మాతో పలుచగ నవ్వేవు। ఒట్టులేలపెట్టుకొనే వో రంగనాథ।
వట్టిమాకు లిగిరించు వడి నీ మాటలు వింటే। రట్టడి వీమేర మీఱకు రంగనాథ॥

చ॥ చేతులు చాచేవు నీవు చేరి నాచన్నులమీద। రాతిరి మాయింటికి రా రంగనాథ।

**************************************************************************************************************



**************************************************************************************************************

యీతల నీ నవ్వులకే యిక్కువలు గరగితి। బూతుల దిట్టకుమీ పోపో రంగనాథ॥

చ॥ కావేటి రంగమున కాంతపై పాదాలు చాచి। రావు పోవు ఎక్కడికోయి రంగనాథ।
శ్రీవేంకటాద్రిమీద చేరి నన్ను కూడితివి। యేవల చూచిన నీవే యిటు రంగనాథ॥